క్లుప్తంగా

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



పామర్రు: 2024 నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆవిష్కరించారు. క్యాలెండర్‌లో పార్టీ సమాచారం కూడా పొందుపరిచినట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, కళ్లం వెంకటేశ్వరరెడ్డి, నడకుదురు రాజేంద్ర, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్‌లు, డైరీలు ఆవిష్కరణ

పామర్రు: నూతన సంవత్సరం సందర్భంగా యూటీఎఫ్ మండల శాఖ ద్వారా యూటీఎఫ్ క్యాలెండర్‌లు, డైరీలు, స్టిక్కర్ క్యాలెండర్‌లను సోమవారం పామర్రు ఎంఈవో-2 గుమ్మడి పద్మవాణి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరేంద్ర, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రవీంద్ర ప్రసాద్, మండల సహాయ అధ్యక్షురాలు శ్రీజ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి శొంఠి అంకరవి, ఆడిట్ కమిటీ సభ్యులు బ్రహ్మయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



తోట్లవల్లూరు: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతల పంపిణీ మండలంలోని యాకమూరులో జరిగింది. గ్రామానికి చెందిన గాదె ఉమా స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పాదయాత్రగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి శ్రీరాముని పూజిత అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రామభక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం



ముదినేపల్లి రూరల్: అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితురాలికి స్థానిక ప్రముఖ వైద్యుడు అంబుల మనోజ్ సోమవారం ఆర్థికసాయం, నిత్యావసర వస్తువులు అందజేశారు. మండలంలోని పెయ్యేరు శివారు అప్పారావుపేటకు చెందిన పరసా సీతారావమ్మ తాటాకు ఇల్లు ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న డాక్టర్ మనోజ్ బాధితురాలు సీతారావమ్మకు రూ.5 వేలు, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ సహాయం



గుడివాడటౌన్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంతో ఇంటిని పూర్తిగా కోల్పోయిన డి.జానకి కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కృష్ణాజిల్లా తరపున వస్తువులు వితరణగా అందజేశారు. తాత్కాలిక నివాసం కొరకు టార్పాలిన్, వంట పాత్రలు, నిత్యావసర సరుకులతో కూడిన కిట్లు అందజేశారు. రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ వితరణ అందజేసినట్లు కృష్ణా జిల్లా సెక్రటరీ భవిరి శంకరనాథ్, గుడివాడ శాఖ వైస్ చైర్మన్ మడకా ప్రసాద్, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె చేయం...విధులు నిర్వహిస్తాం



గుడివాడటౌన్: స్వచ్ఛంద సేవకులుగా ప్రభుత్వం తమను నియమించి సేవలందించేందుకు ఏర్పాటు చేసుకున్నారని ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు తాము పాల్పడమని స్థానిక 29వ వార్డు సచివాలయ పరిధిలోని వలంటీర్లు తెలిపారు. సచివాలయంలో సోమవారం జరిగిన వలంటీర్ల సమావేశంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో సచివాలయాల ఇన్‌చార్జ్ వీరిశెట్టి నరసింహారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు సింగిరెడ్డి గగారిన్, నయనవరపు శేషుబాబు, వడ్డేపల్లి మురళి, పాపారావు, శ్రీనివాస్, వలంటీర్లు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం



పామర్రులో నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్



నూతన సంవత్సర కేక్‌ను మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ నాగమణికి తినిపిస్తున్న గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



ఆటపాకలో ఎమ్మెల్సీ జయమంగళ దంపతులను ఆశీర్వదిస్తున్న పాస్టర్లు



సీఎం క్యాంప్ ఆఫీసులో సీఎం జగన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్

పామర్రు: నియోజకవర్గంలోని ప్రజలందరూ 2024 నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని పామర్రు శాసన సభ్యుడు కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక శాసన సభ్యుని కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలను సోమవారం నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధికారుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అనిల్ కేక్ కట్‌చేసి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. నియోజకవర్గంలోని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యేను కలిసి పూలమాలలతో, బొకేలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు. ఎంపీపీలు దాసరి అశోక్‌కుమార్, గోగం సురేష్, కుండేటి ఇందిర, కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీలు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, కె.స్వరూపరాణి, ఏసుగు వెంకట రమణకుమారి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎ.రమాదేవి, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు కె.కస్తూరి, డి.బాల వెంకటేశ్వరరెడ్డి, మండల రైతు సలహామండలి చైర్మన్ ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, ఎంపీటీసీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

గుడివాడలో...

గుడివాడరూరల్: స్థానిక మార్కెట్ యార్డ్‌లో మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణికి మార్కెట్‌యార్డ్ సెక్రటరీ భాస్కరరావు, సిబ్బంది, రైతులు బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చైర్‌పర్సన్ నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి యార్డ్ అధికారులు, సిబ్బంది, రైతులకు అందజేశారు. అనంతరం గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే నానికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసిన ఎమ్మెల్యే నాని చైర్‌పర్సన్ నాగమణికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, యార్డ్ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గద్దే పుష్పరాణికి మండల పరిషత్ అధికారి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పమిడిముక్కలలో...

పమిడిముక్కల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, ఎంపీడీఓ విఠల్‌పాల్‌కు అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ సుప్రజ కేక్ కట్ చేసి, మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపీటీసీ మీర్జా సజ్జాద్, ఈఓఆర్డీ కొండేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్యలక్ష్మికి వీఆర్వోలు, రేషన్ డీలర్లు, కార్యాలయ సిబ్బంది, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కిషోర్‌కుమార్‌కు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. సీఐ కిషోర్‌బాబుకు ఎస్‌ఐలు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణ కుమారికి అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

60 మంది వృద్ధులకు వస్త్రాల పంపిణీ

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు లయన్స్ క్లబ్ కార్యాలయంలో సోమవారం వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ జరిగింది. ఓరుగంటి నాగభూషణం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఓరుగంటి సుబ్బారావు, దుర్గ సహకారంతో 60 మంది వృద్ధులకు ట్రస్టు ప్రతినిధి ఓరుగంటి నాగేశ్వరరావు, కుటుంబసభ్యులు చీరలు, పంచెలు పంపిణీ చేశారు. క్లబ్ ప్రతినిధులు చాగంటి అంజిరెడ్డి, చక్కా ఉదయభాస్కర్, పిట్టు వెంకటేశ్వరరావు,వీరంకి పవన్‌కుమార్ పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

పాల ఉత్పత్తిదారుల మధ్య వేడుకలు

పామర్రు: నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా పాల ఉత్పత్తి దారుల మధ్య వేడుకలను నిర్వహించామని విజయవాడ కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా ట్రస్టు బోర్డు సభ్యుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, పామర్రు పాల శీతల కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్ అన్నారు. స్థానిక పాల శీతల కేంద్రంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, కో ఆప్షన్‌సభ్యుడు హస్మతుల్లా, వేతన కార్యదర్శి ఆరేపల్లి శ్రీహరి, రూట్ సూపర్‌వైజర్ రమేష్‌బాబు, రైతులు ఆరుమళ్ల శ్రీనాథ్ రెడ్డి, సజ్జా సుబ్రమణ్యం, బొమ్మారెడ్డి మాధవరెడ్డి, దేవిరెడ్డి శేషురెడ్డి, కె.నరసింహారావు పాల్గొన్నారు.

300 కుటుంబాలకు స్వీట్ల పంపిణీ

తోట్లవల్లూరు: మండలంలోని గరికపర్రు, కుమ్మమూరు గ్రామాల్లో బీవీఆర్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు బొమ్మారెడ్డి వెంకటరెడ్డి సహకారంతో 300 నిరుపేదల కుటుంబాలకు నూతన సంవత్సర సందర్భంగా సోమవారం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీవీఆర్ యూత్ అధ్యక్షుడు మరీదు జలధర శ్యామ్, యూత్ కార్యదర్శి సుబ్బారెడ్డి, యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పామర్రు పంచాయతీ కార్యాలయం వద్ద...

పామర్రు: నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని సర్పంచ్ కస్తూరి, ఉపసర్పంచ్ బాల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక పామర్రు సచివాలయం-1వద్ద సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అబ్దుల్ సలీం, వార్డు మెంబర్లు ఆరేపల్లి శ్రీహరి, శ్రీను పాల్గొన్నారు.



చావలిపాడులో పేదలకు వస్త్రదానం చేస్తున్న బోరుబోయిన శ్రీనివాసరావు

ఎమ్మెల్యే కొడాలి నానికి అధికారుల శుభాకాంక్షలు

గుడివాడటౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు సోమవారం ఆయన నివాసంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీఓ పి.పద్మావతి తన సిబ్బందితో, డీఎస్పీ శ్రీకాంత్ గుడివాడ నియోజకవర్గ పరిధిలోని సీఐలు, ఎస్‌ఐలు, మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, అధికారులు, సిబ్బందితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, పాలడుగు రాంప్రసాద్, ఎంవీ నారాయణరెడ్డి, మట్టా జాన్ విక్టర్, శేషగిరిరావు(గిరి బాబాయ్) తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ముదినేపల్లిలో...

ముదినేపల్లిరూరల్: స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో పి.మల్లీశ్వరి కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైస్ ఎంపీపీ రాచూరి రాధా, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాభక్షు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటి విష్ణువర్ధన్, భూపతి రవీంద్ర, రంగిశెట్టి నరసింహారావు, గణేషుల సురేష్, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు. కొరగుంటపాలెం, శ్రీహరిపురం బీసీకాలనీలో ఇమ్మానియేలు చర్చిలలో పాస్టర్లు విజయకుమార్, ప్రభుదాస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.

కమిషనర్‌కు అధికారుల శుభాకాంక్షలు

గుడివాడ టౌన్: గుడివాడ మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణకు మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు, మున్సిపల్ మేనేజర్ ఐ.శ్రీనివాసులు, ఆర్వో విజయకుమార్, మున్సిపల్ ఇంజినీర్, డీఈ ప్రవీణ్, ఏసీపీ వై.రాంబాబు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి.నాగేంద్రప్రసాద్, ఏఈలు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు కమిషనర్ మురళీకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

కైకలూరులో నూతన సంవత్సర వేడుకలు

కైకలూరు: కైకలూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీలు అడవి కృష్ణ, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, రామిశెట్టి సత్యనారాయణ, చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీలు బొర్రా సత్యవతి, ముంగర విజయ నిర్మల, కురెళ్ల బేబీ, ఈడే వెంకటేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చేబోయిన వీర్రాజు, రాష్ట్ర మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీ అబ్దుల్ హమీద్, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ కనకదుర్గారాణి, రాష్ట్ర క్షత్రియ, హౌసింగ్ కార్పొరేషన్ల డైరెక్టర్లు నంబూరి శ్రీదేవి, గంటా సంధ్య, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, వైద్యశాఖ, మండల పరిషత్, అటవీ శాఖల అధికారులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ జయమంగళ ఇంటి వద్ద సందడి

ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కొల్లేరు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు, పెద్దలు తరలివచ్చి ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపారు. కైకలూరులో నియోజకవర్గ శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘ కార్యాలయంలో అధ్యక్షులు చేబోయిన వీర్రాజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

కలిదిండిలో...

కలిదిండి: వివిధ గ్రామాల్లోని ప్రజలు చర్చిలు, దేవాలయాలను సందర్శించి ప్రార్థనలు చేశారు. మహిళలు రంగురంగుల రంగవల్లులతో, యువకులు బాణసంచాతో స్వాగతం పలికారు.




తోట్లవల్లూరులో వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న నాగేశ్వరరావు తదితరులు



ఎంపీపీ కాసాని వేద సుప్రజకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



పామర్రులో పాల ఉత్పత్తిదారుల మధ్య కేక్ కట్ చేస్తున్న కృష్ణారెడ్డి, మేనేజర్ గోపీనాథ్



ఎమ్మెల్యే కొడాలి నానికి శుభాకాంక్షలు తెలుపుతున్న గుడివాడ ఆర్డీఓ పద్మావతి



ముదినేపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

మొవ్వ మండలంలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు



పెదపూడి బేతేలు ప్రార్థనా మందిరంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కైలే

మొవ్వ: మండలంలోని 21 గ్రామాల్లో న్యూఇయర్ వేడుకలను అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఇంటి ముంగిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్దారు. పలు ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. పెదపూడిలోని బేతేలు సహవాస మందిరంలో ఆదివారం రాత్రి జరిగిన వేడుకల్లో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి, సమానత్వం, సంతోషం, ప్రేమ, ఐక్యతలను సంవృద్ధిగా కలిగి జీవించాలన్నారు. ఈ వేడుకల్లో క్రీస్తు గీతారాధనలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు, దైవ జనుల సందేశాలు ఆకట్టుకున్నాయి. సహవాస అధ్యక్షులు అప్పికట్ల ఇమ్మానియేల్, సలోమి, బ్రదర్స్ ఎబినేజర్, సంతోష్, సర్పంచ్‌లు తాతా రజిని(పెదపూడి), అన్నామణి(పెడసనగల్లు), ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

ఎమ్మెల్యే డీఎన్నార్



నూతన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి అందరూ కలసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. సోమవారం జరిగిన ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడిగా టేకి వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సింహాద్రి రాంబాబు, కోశాధికారిగా అనుపోజు నాగేశ్వరరావు, మరో 21 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వృద్ధులకు బియ్యం, నగదు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు తుపాకుల సోమాచారి, సంఘ నాయకులు ఆముదాలపల్లి వీరబ్రహ్మం, టేకి నాగలింగాచార్యులు, సింహాద్రి ప్రభాకర్, పెట్ల గంగాధర్, తుపాకుల సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రాకార మండపం నిర్మాణ పనుల పరిశీలన



ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: పాతాళ భోగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ప్రాకార మండపం నిర్మాణ పనులు శివరాత్రికి ముందుగానే పూర్తి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రాకార మండపం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, మసిముక్కుల వెంకటేశ్వరరావు, నీలపాల వెంకటేశ్వరరావు, చిట్టూరి బుజ్జి, మంగినేని భాస్కరరావు, మారుబోయిన విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్‌లకు ప్రత్యేక ఆటోనగర్ కేటాయించండి



ర్యాలీ నిర్వహిస్తున్న మెకానిక్‌లు

కైకలూరు: ద్విచక్ర వాహనాల మెకానిక్‌లకు ప్రత్యేక ఆటోనగర్ కేటాయించి, రిపేరు షెడ్లు ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కైకలూరు టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని సోమవారం కైకలూరులో నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అమీర్, మెకానిక్‌లు పాల్గొన్నారు.

విద్యార్థినికి సైకిల్ బహూకరణ

కైకలూరు: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్న లావేటి సాయిదుర్గకు సైకిల్‌ను స్థానిక జీఎస్ఎన్ కాంప్లెక్సులో సోమవారం అందించారు. సంఘ సభ్యులు ఎండీ గాలిబ్‌బాబు, కంచర్ల నాని, ఎస్‌కే బాషా, వరద కిట్టు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నగర సంకీర్తన

మండవల్లి: మండవల్లి శ్రీ షిర్డీసాయిబాబా భక్త సమాజం ధనుర్మాసం పురస్కరించుకుని నిర్వహిస్తున్న నగర సంకీర్తన కార్యక్రమం భక్తులను అలరించింది. స్థానిక మల్లేశ్వరస్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు జరిపారు. ఉదయం 5 గంటలకు నగర సంకీర్తన కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికీ వెళ్లి సాయినామ సంకీర్తనలు ఆలపించారు.

విజయవాడకు తరలివెళ్లిన భవానీలు



మండవల్లి: మండవల్లిలో భవానీ మాలధారుల ఇరుముడి కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. గురుభవానీలు భోగేశ్వరరావు, అశోకచక్రవర్తి ఆధ్వర్యంలో స్థానిక సెంటర్‌లోని షిర్డీ సాయిబాబా మందిరంలో 25 మంది మాలధారులు ఇరుముడులు కట్టించుకుని పాతయాత్రగా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండవల్లి జై భవానీ, దుర్గా భవానీ శరణు ఘోషతో మార్మోగింది.

అయోధ్య అక్షింతల ఊరేగింపు



కైకలూరు: ఇంటింటా అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం కైకలూరు పట్టణంలో సోమవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. పుర వీధుల్లో అక్షింతలు ఊరేగించారు. కార్యక్రమంలో రామభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నూతన సంవత్సర ఆరాధనలు

గుడివాడటౌన్: 2024 నూతన సంవత్సర ఆరాధనలు పట్టణంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం వరకు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ప్రధాన ఆలయాలైన సీఎస్ఐ, ఆర్‌సీఎం, సీబీసీఎన్‌సీ, ఈఎఫ్‌జీఎం, హోసన్నా మినిస్ట్రీస్, ఫుల్ గాస్పెల్ చర్చ్, గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్, కల్వరీ మినిస్ట్రీస్, తదితర ఆలయాలలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరిపారు.

500 మందికి వస్త్రదానం

కైకలూరు: చావలిపాడులో బీఎస్సార్ ఆక్వా ట్రేడర్స్ అధినేత బోరుబోయిన శ్రీనివాసరావు(బీఎస్సార్) కార్యాలయం వద్ద నూతన సంవత్సరం సందర్భంగా 500 మంది పేదలకు వస్త్రదానం చేశారు. 1500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాదపాటి చింతయ్య, పూలా రాజీ, బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, అంజిబాబు, వెంకటస్వామి, చావలి రజనీకాంత్, సాంబశివరావు పాల్గొన్నారు.

3న అయోధ్య అక్షింతల శోభాయాత్ర

మండవల్లి: స్థానిక శ్రీ నాగసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం నుంచి అయోధ్య అక్షింతల శోభాయాత్ర బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభిస్తున్నట్లు మండవల్లి ప్రముఖ్ యిన్నా వెంకటేశ్వరరావు, బండి దివాకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ అక్షింతలు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు. అయోధ్య రామయ్య సేవలో అందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసినదిగా కోరారు.